# అల్లరి ALLARI



## పెద్దల మాట

మీరు సూర్యుడిలా ప్రకాశించాలనుకుంటే.. ముందు అంతటి వేడిని మీలో నింపుకోవాలి.
**- ఏపీజే అబ్దుల్ కలాం.**



## విప్పండి

- జానెడు ఇంట్లో.. మూరెడు బెత్తం?
  **- కుండ, గరిట**
- ఇల్లు మొత్తం వెలుగు.. బల్ల కింద చీకటి?
  **- దీపం**
- ఊరంతా కదిలినా.. ఊర గాయ కుండ కదలదు?
  **- చేదబావి**



## టంగ్ ట్విస్టర్స్



Rubber baby buggy bumpers

## రంగులేయండి



చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.

## బెంగాలీ కథ

**ఒకపారి** పొద్దుగాల్నే గోపాల్ బంద్ కూరగాయలు దేను మార్కెట్‌కు వోయిండు. గేటుకాడ ఒక సోపతాయినె కానచ్చిండు. ఆయినె రెండు శేతులల్ల ఆలుగడ్డ సంచులున్నయి. ''ఏం దిరా! ఆలుగడ్డలు పుక్యానికే ఇత్తాంద్ర! రెండు సంచుల్నిండ తెత్తున్నవు?'' అంట అడిగిండు గోపాల్. ''కాదు గోపాలా! టాకకు కిలో ఇత్తంద్రు. అగ్గువ అని తెచ్చిన!'' అంట జెప్పిండు దోస్తు.. ఖుషీగ! ''ఓరినీ! నేనైతే రెండు సంచుల్నిండ పుక్యానికే దెత్తును! కిలోకు టాక నా!'' అంట నవ్విండు గోపాల్. ''అయితే పా! నువ్వు పుక్యానికి ఆలుగడ్డలు దెత్తె నేను నూరు రూపాలిత్త!'' అంట శెరుతు గట్టిండు దోస్తు. ''సరే!!'' అనుకుంట మార్కెట్లున్న ఆలుగడ్డల దుకుణంలన్ని తిరుక్కుంట.. ''ఇగో దాదా! నాకు నూరు కిలోల ఆలుగడ్డలు గావాలె! కొనే ముంగట అవ్వి ఎట్లున్నయో.. అండుకొని సూడాలె!'' అంట అందరితాన దోసెడుదోసెడు ఆలుగడ్డలు దెచ్చి.. రెండు సంచులు బర్‌పూర్‌గ నింపిండు. గోపాల్ ఇకమతుకు ఏం జెయ్యాల్నో దెల్వక, నూరు రూపాలిచ్చి.. సప్పుడు జేయకుండ వేయిండు దోస్తు. ఓ శేతిల పైసలు, ఇంకో శేతిల ఆలుగడ్డలతోని.. ఖుషీఖుషీగ ఇంటికి మర్రిండు గోపాల్.

# ఆలుగడ్డలు

... ✍ పత్తిపాక మోహన్



## తేడాలు కనిపెట్టండి

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 7 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.





## మీకు తెలుసా?



మన భూమికి చంద్రుడు ఉన్నట్టే.. యురేనస్ గ్రహానికి 19 ఉపగ్రహాలు ఉన్నాయి. అయితే.. ఇందులోని 17 ఉపగ్రహాలకు షేక్స్పియర్ నాటకాల నుంచే పేర్లు పెట్టారు. జూలియట్, ఏరియల్, మిరాండ.. ఇలా అన్నమాట.

## పద్యం - భావం

**రారమ్మని పిలువని యా**
**భూపాలుని గొల్వ భుక్తి ముక్తులు గలవే**
**దీపంబు లేని ఇంటను**
**చే పుణికిళ్లాడినట్లు సిద్ధము సుమతీ!**

**భావం :** రమ్మని, వెళ్లమని నోరారా పలకరించని ప్రభువును సేవించడం వల్ల ఇహపర భోగం, మోక్షం రెండూ కలగవు. ఇది దీపపు కాంతి లేని ఇంట్లో.. వస్తువు కోసం చేతితో తడుముకోవడం లాంటిది.